# కాంగ్రెస్ పాలనలో రైతులు ఆగమాగం

**కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి**

మెదక్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ) : నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో రైతులు ఆగమవుతున్నారని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా సోమవారం హవేళీఘనపూర్ మండలంలోని పోచమ్మ రాల్, బొగడ భూపతిపూర్, శాలిపేట గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఉన్నత చదువులు చదివి, పేద ప్రజల జీవితాల పట్ల ఎంతో అవగాహన ఉన్న వ్యక్తి అని తెలిపారు. పేద ప్రజల కోసం రూ. వంద కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి సంక్షేమ కార్యక్రమాలు చేపడతానని ప్రకటించడం గొప్ప విషయమన్నారు. ఈ ప్రచారంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టి జగపతి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కిషన్ గౌడ్, ఎన్నికల సమన్వయకర్త బాల్ రెడ్డి, నాయకులు కొం పల్లి సుభాష్‌రెడ్డి, సతీశ్‌రావు, సాప సాయిలు, మేకల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

హవేళీఘనపూర్ మండలంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

## హామీలను విస్మరించిన కాంగ్రెస్

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి**

చల్మెడలో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నిజాంపేట, ఏప్రిల్ 29 : ఆరు గ్యారెంటీలు అంటూ.. గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను పూర్తిగా విస్మరించిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు,రామాయంపేట, నిజాంపేట మండలాల ఎన్నికల ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. లోకసభ ఎన్నికల నేపథ్యంలో సోమవారం మండలంలోని చల్మెడలో నిర్వహించిన గ్రామ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హాజరై మాట్లాడారు. రుణమాఫీపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎప్పటికప్పుడూ మాటలు మారుస్తున్నదని, అన్నదాతలకు రుణమాఫీ హామీ ప్రకటన శాపంగా మారిందన్నారు. వెంకట్రామిరెడ్డి గెలుపే లక్ష్యంగా గులాబీ కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి,ఎంపీటీసీ బాల్‌రెడ్డి, రైతుబంధుసమితి జిల్లా డైరెక్టర్ భాస్కర్‌రావు, నిజాంపేట పీఏసీఎస్ మాజీ చైర్మన్ కిష్టారెడ్డి, గ్రామ అధ్యక్షుడు బాబు, నాయకులు మహేశ్, దుర్గ య్య,కిష్టాగౌడ్, సంఘం సభ్యులు ఉన్నారు.

### భారీ మెజార్టే లక్ష్యం..

రామాయంపేట, ఏప్రిల్ 29 : మెదక్ జిల్లాలోని మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా నిరుపేద కుటుంబాలకు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అండగా ఉంటాడని ఈ ఎన్నికలలో విజయం సాధించేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని మెదక్ నియోజక వర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి అన్నారు. రామాయంపేట మండలం కాట్రియాల, దంతేపల్లి గ్రామాల్లోని బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు సలహాలిచ్చారు. మాజీ సర్పంచ్ మైలారం శ్యాములు, సురేశ్, బోయి ని స్వామి, పట్టణాధ్యక్షుడు గజవాడ నాగరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## రాజ్య తండాలో బోనాల పండుగ



బోనమెత్తిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

పాపన్నపేట, ఏప్రిల్ 29 : రాజ్యా తండాలో సోమవారం గిరిజన మహిళలు బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బోనమెత్తి గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేశారు. అనంతరం ఊరేగింపుగా తరలి వెళ్లి సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని దర్శించుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేశ్, రవీందర్, అనిల్‌రెడ్డి, స్థానికులు లోక్య, పీక్య, రాజు, ప్రేమ్, బాబు, టాకిర్య, తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగం మార్పు సరైంది కాదు..

వెల్దుర్తిలో మాట్లాడుతున్న జాతీయ మాల మహానాడు సంఘం జిల్లా నాయకులు

వెల్దుర్తి, ఏప్రిల్ 29 : దేశానికి ఉక్కు కవచంలా, పరిపాలనకు దిక్సూచి అయిన రాజ్యాంగాన్ని మర్చుతామని బీజేపీ నాయకులు చేస్తున్న ప్రకటనలు సరైంది కాదని జాతీయ మాలమహానాడు సంఘం జిల్లా అధ్యక్షుడు సంజీవ, ఉపాధ్యక్షుడు ఆనంద్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో అంబేద్కర్ చౌరస్తా వద్ద విలేకర్లతో మాట్లాడారు. భారత రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శంగా, సుపరిపాలనకు నిదర్శంగా ఉందని, అలాంటి రాజ్యాంగాన్ని మార్చుతామని బీజేపీ నాయకులు వాఖ్యలు చేయడం ఆందోళన కలిగించే విషయమన్నారు. సమావేశంలో నాయకులు నరేశ్, వెల్దుర్తి మండల శాఖ అధ్యక్షుడు కుమార్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీలో చేరిక

కొల్చారం : బీజేపీలో చేరుతున్న అంసానిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు

చిలిపిచెడ్(కొల్చారం), ఏప్రిల్ 29 : కొల్చారం మండలంలోని అంసానిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు 25 మంది సోమవారం బీజేపీ మండలాధ్యక్షుడు పాతూరి దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు సమీక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు మల్లేశ్‌గౌడ్, రమేశ్‌గౌడ్, నాయకులు కాశీనాథ్, యాదగిరి,అంసానిపల్లి శక్తి కేంద్రం ఇన్‌చార్జి కమ్మరి వెంకటేశం, రవీందర్ గౌడ్, కుమ్మరి శివ, దర్జీ మురళీ, సత్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడిగా సంతోశ్‌చారి

పాపన్నపేట, ఏప్రిల్ 29 : మెదక్ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడిగా పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన వడ్ల సంతోశ్‌చారిని నియమిస్తూ పార్టీ జిల్లా శాఖ అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ ఉత్వర్వులు జారీ చేశారు. గతంలో పాపన్నపేట మండల శాఖ అధ్యక్షుడిగా పనిచేశారు.

## రైతుల అభ్యున్నతే రైతు సహకార సంఘం ధ్యేయం

పాపన్నపేట, ఏప్రిల్ 29 : రైతుల అభ్యున్నతే రైతు సేవా సహకార సంఘం ధ్యేయమని, రైతులు సొసైటీ కార్యకలాపాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేశ్ గుప్తా అన్నారు. సోమవారం కొత్తపల్లిలో సొసైటీ ఆధ్వర్యంలో డీజిల్ పంపును పునఃప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ రమేశ్ మాట్లాడుతూ కన్స్యూమర్ పంపు నుంచి డీలర్ పంపుగా మారడంతో పంపు ద్వారా సొసైటీకి అధిక లాభాలు చేకూరుతాయన్నారు. త్వరలో సీఎన్‌జీ పంపు సైతం అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. సొసైటీ సీఈవో వెంకటేశ్వర్లు, మంబోజిపల్లి డీసీసీబీ బ్యాంకు మేనేజర్ ప్రణీత్, సిబ్బంది, పాపన్నపేట మాజీ జడ్పీటీసీ లింగన్న గారి మల్లప్ప, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు బాపారావు, ఏడుపాయల మాజీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, ఆరెపల్లి మాజీ సర్పంచ్ శ్రీనాథరావు, సందీప్, రవికుమార్ ఉన్నారు.

## 24 గంటల విద్యుత్ ఇచ్చి రైతులను ఆదుకోండి..

మిర్యాల చంద్రశేఖర్

నర్సాపూర్, ఏప్రిల్ 29 : పంట చివరి దశలో ఉన్నందును కనీసం రైతులకు మే నెలలోనైనా 24 గంటల విద్యుత్ ఇవ్వాలని లోక్‌సత్తా పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మిర్యాల చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత కరెం ట్ అనే అంశాన్ని ప్రభుత్వం పక్కన పెట్టి మే నెలలోనైనా 24 గంటల విద్యుత్ సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. పంట చివరి దశలో ఉన్నందున 24 గంటల విద్యుత్ ఇస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఎండిపోతున్న పంటను చూస్తూ రైతన్న లు దిగులు చెందుతున్నారని వారిని గట్టెక్కించే ప్రయత్నం ప్రభుత్వం చేయాలని తెలిపారు.

## కాంగ్రెస్ పాలనలో ప్రజల బతుకులు అగమ్యగోచరం

**అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్**

బోరు బావి వద్ద రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

టేక్మాల్, ఏప్రిల్29 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల పాలనలో ప్రజల బతుకులు అగమ్యగోచరంగా మారాయని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. టేక్మాల్ మండల పరిధిలోని తంపులూర్ గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు ఓటు వేసి గెలిపించాలన్నారు. నాయకులు జైపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరప్ప, నాయకులు రవి, మల్లేశ్, సంగయ్య, రమేశ్, తదితరులు ఉన్నారు.

## చిలిపిచెడ్‌లో ముమ్మర ప్రచారం..

ప్రచారం చేస్తున్న మెదక్ బీఆర్ఎస్ ఎంపీ ఎస్టీ ఇన్‌చార్జి జే.రాజు నాయక్

చిలిపిచెడ్,ఏప్రిల్ 29 : తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వందేనని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ ఎస్టీ ఇన్‌చార్జి జే. రాజు నాయక్ తెలిపారు. సోమవారం చిలిపిచెడ్ మండలంలోని ఎస్టీ తండా గ్రామ పంచాయతీలోని సామ్ల్యా తండా, రహీంగూడ తండాలో మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంట్రామిరెడ్డికు మద్ధతుగా మెదక్ బీఆర్ఎస్ ఎంపీ ఎస్టీ ఇన్‌చార్జి జే.రాజు నాయక్, పుల్ సింగ్,మాజీ సర్పంచ్ భిక్షపతి నాయక్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు శంకర్‌నాయక్, మైపాల్ నాయక్, తండా ప్రజలు పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో జోరుగా ప్రచారం

ఎన్నికల్లో వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి, ప్రతిపక్షాలకు బీఆర్ఎస్ సత్తా చాటాలని బీఆర్ఎస్ ఉద్యమ నాయకుడు మన్నె శ్రీనివాస్ రావు అన్నారు. సోమవారం మహంకాళీ దేవాలయం వద్ద పూజలు నిర్వహించి తూప్రాన్ మున్సిపాలిటీలో ప్రచారాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ యాసిన్, 15 వ వార్డు అధ్యక్షుడు అంజి, నాయకులు మల్లికార్జున్‌గౌడ్, గణేశ్, శ్రీనివాస్, శ్రీకాంత్, నాగరాజ్, భిక్షపతి, రమేశ్ చారి, శివశంకర్, సిద్ధిరాంరెడ్డి, భాను, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

-తూప్రాన్, ఏప్రిల్ 29

### చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట,ఏప్రిల్ 29 : కాంగ్రెస్, బీజేపీ నాయకుల మోసపూరితమైన మాటలతో మోసపోవద్దని బీఆర్ఎస్ నాయకులు ఏకే రమేశ్‌రావు, బండారు స్వామి సూచించారు. మండల పరిధిలోని మడూర్, సంగాయపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

మడూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్

**నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

కొత్తపేట సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట,ఏప్రిల్ 29 : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను మరిచి రైతులను మోసం చేసిందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట, రామోజిపల్లి, శివయపల్లి, మాడ్చెట్‌పల్లి గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు ఓటువేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు ఆగమయ్యాయన్నారు. అధికార కాంగ్రెస్, బీజేపీ చెప్పే మాయమాటలు నమ్మొద్దని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పీ జంగం శ్రీనివాస్, జడ్పీటీసీ విజయరామరాజు, నాయకులు సురేశ్ గౌడ్, మానిక్‌రెడ్డి, ఉప్పరి సాయిలు, యాకూబ్, అనంత్‌రావు, ముత్యం, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలి



ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 29 : ప్రజలను నిత్యం మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీలను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 15వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలంటూ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి గడపగడపకూ ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకే ఓటేయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో మాజీ కౌన్సిలర్ పేర్క కిషన్, నాయకులు గట్టేశ్, సాయిబాబా, జెల్ల రమేశ్, శంకర్, శ్రీనివాస్, ప్రసా ద్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

శివ్వంపేట, ఏప్రిల్ 29 : గ్రామాల్లో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేసే విధంగా మానిటరింగ్ వ్యవస్థ పని చేయాలని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నా రు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. పండించిన పంటను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వేసవి దృష్ట్యా కొన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు ప్రజలకు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు చూపాలన్నారు. జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మన్సూ ర్, వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, ఎంపీడీ వో నాగేశ్వర్ గుప్తా, ఎంపీవో తిరుపతిరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు లాయక్, ఎంపీటీసీలు దశరథ, ఇందిరా శ్రీనివాస్ ఉన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో రసాభస

**మెదక్ ఎమ్మెల్యే రోహిత్ సమక్షంలో వాగ్వాదం**

కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

రామాయంపేట, ఏప్రిల్ 29 : మెదక్ నియోజకవర్గం రామాయపేట పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని సోమవారం నిర్వహించింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు హాజరయ్యారు. వేదికపై ఉన్న పెద్దలు మాట్లాడుతుండగానే ముందు కూర్చున్న కార్యకర్తలు ఒక్కసారిగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ సమావేశాలు అయితే తమకు ఎందుకు సమాచారం ఇవ్వరంటూ రసాభస చేశారు. ఎమ్మెల్యే రోహిత్‌రావు కార్యకర్తలను సముదాయించారు. కార్యకర్తలు ఎలాంటి అపోహాలు చెందొద్దు మీ కోసం నేనున్నా నంటూ కార్యకర్తలను ఎమ్మెల్యే సముదాయించారు. మీరు బాధపడుతున్న విషయం తనకు తెలుసు ఇప్పటి నుంచి ఏ సమస్య అయినా తనకు ఫోన్ ద్వారా విన్నవించాలని తెలిపారు. దీంతో కార్యకర్తలు శాంతించారు.

ఎంపీ ఎన్నికలకు కార్యకర్తలు కృషిచేయాలని రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ సిద్ధాంతమన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏసుగారి రమేశ్‌రెడ్డి, పీసీసీ రాష్ట్ర నాయకుడు పల్లె రాంచందర్‌గౌడ్, కౌన్సిలర్లు దేమె యాదగిరి, చిలుక గంగాధర్, సుందర్‌సింగ్, అల్లాడి వెంకటి, బైర కుమార్, కుమార్‌సాగర్, మామిడి సిద్ధిరాములు, మహేందర్‌రెడ్డి, పోచమ్మల అశ్విని, ఎంపీటీసీ మల్లన్నగారి నాగులు, చింతల స్వామి, రాజేశ్, బాల్‌రాజుగౌడ్, చిలుక స్వామి తదితరులు ఉన్నారు.

## 'ఇందిరమ్మ' ఇండ్లు మంజూరు చేయాలి

రామాయంపేటలో మేడే కరపత్రాలను ఆవిష్కరిస్తున్న హమాలీ, తాపీ మేస్త్రీ సంఘం

రామాయంపేట, ఏప్రిల్ 29 : రామాయంపేట పట్టణంలోని మేడే కరపత్రాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. సోమవారం పట్టణంలోని హమాలీ భవనంలో హమాలీలు, తాపీ మేస్త్రీలు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అయ్యవారి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. 56 ఏండ్లు దాటిన వారికి ప్రభుత్వం నెలకు రూ. 6 వేల పింఛన్ ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో నాళం బాలాగౌడ్, శ్రీశైలం, అల్లాడి రాములు, రాజేశ్, యాదగిరి, వెంకటేశ్, సరుగు సిద్దరాములు, మర్కు రాములు, శ్రీను, మర్కు భూమయ్య తదితరులు ఉన్నారు.

## చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్**

మాట్లాడుతున్న బీసీ ఐక్యవేదిక నాయకులు

మెదక్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ) : బీజేపీ ప్రభుత్వం 10 ఏండ్లు అధికారంలో ఉందని, దేశ ప్రధాని బీసీ వ్యక్తి అయ్యి బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆరె మహేందర్ అన్నారు. సోమవారం మెదక్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతి ఏడాది 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మాట తప్పారని తెలిపారు. బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కో-ఆర్డినేటర్ దశరథం, గ్రేటర్ హైదరాబాద్ బీసీ ఐక్య వేదిక అధ్యక్షుడు రాజేశ్ కుమార్, బీసీ సంఘ నాయకులు విష్ణువర్ధన్ శీను, రవీందర్ గౌడ్, సాయి ముదిరాజ్, విక్రమ్ పటేల్, శీను గౌడ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### మే 2 వరకు ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్ష ఫీజు గడువు

పాపన్నపేట, ఏప్రిల్ 29 : ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్ష ఫీజు మే 2వ తేదీ వరకు చెల్లించాల్సిందిగా పాపన్నపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహులు ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరం పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు వారి పరీక్షా ఫీజును మే 2వ తేదీలోపు వారు చదువుతున్న, చదివిన కళాశాలలో చెల్లించాలన్నారు.

## తనిఖీల్లో నగదు సీజ్

టేక్మాల్, ఏప్రిల్ 29 : ఎలాంటి ఆధారాలు లేకుండా నగదును తీసుకెళ్తున్న వ్యక్తుల నుంచి టేక్మాల్ పోలీసులు నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా మెదక్ జిల్లా పోలీసులు విస్తృత తనిఖీలను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ బాలస్వామి తెలిపారు. జిల్లా పరిధిలోని అన్ని మార్గాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నారు. టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో సరైన ఆధారాలు చూపించకుండా అభినవ్ పాటి ల్ అనే వ్యక్తి రూ.లక్ష నగదును తరలిస్తుండగా పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు.

### మనోహరాబాద్‌లో..

మనోహరాబాద్, ఏప్రిల్ 29 : మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీ చేశారు. హైదరాబాద్‌లోని న్యూ బోయిన్‌పల్లికి చెందిన వనం రాజిరెడ్డి ఎలాంటి ఆధారాలు లేకుండా కారులో తరలిస్తున్న రూ.లక్ష నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## ఒకటి నుంచి యోగా శిక్షణ

చేగుంట, ఏప్రిల్ 29 : యోగాతో చిన్న పెద్ద వయస్సులేకుండా ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని సోమవారం జీవన మంత్ర యోగా ఫౌండేషన్ శిక్షకుడు అల్లి నరేశ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన చేగుంటలోని గీతా పాఠశాలలో మే 1 నుంచి 31తేదీ వరకు నెల రోజులు పాటు ఉదయం పూట ప్రాణాయామం, ధ్యాన్య శిక్షణ, అష్టాంగయోగా, సాయంత్రం 14ఏండ్ల లోపు బాల,బాలికలకు అడ్వాన్స్ యోగ,పెద్దలకు బరువు తగ్గించే వెయిట్ లాస్ వేసవి శిక్షణ ఉంటుందని తెలిపారు. ఉచిత యోగ శిక్షణలో వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జీవనమంత్ర యోగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అల్లి నరేశ్, ప్రధాన కార్యదర్శి గర్ధాస్ మనోహర్‌రావు, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కరణం గణేశ్ రవికుమార్ తెలిపారు. శిక్షణలో పాల్గొనే వారు 9491230 240, +91 7981557696 సంప్రదించాలని సూచించారు.

## అర్జీదారుల సమస్యలను త్వరగా పరిష్కరించాలి

ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ

మెదక్ అర్బన్, ఏప్రిల్ 29 : అర్జీదారుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

## నేడు మోదీ బహిరంగ సభ

అల్లాదుర్గం, ఏప్రిల్ 29 : జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థుల తరుపున ఎన్నికల ప్రచార సభలో పాల్గొనడానికి ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం మెదక్ జిల్లా అల్లాదుర్గం రానున్నారు. అల్లాదుర్గం మండలంలోని ఐబీ(డాగ్‌బంగ్ల చౌరస్తా) వద్ద మధ్యాహ్నం 3 గంటలకు విశాల్ జనసభ నిర్వహించనున్నారని బీజేపీ నాయకులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★గజ్వేల్ టౌన్ మెయిన్ రోడ్డు, SBI, దగ్గర, 161 చ.గ. ఇంటి స్థలం అమ్మబడును. వివరాలకు సంప్ర: 8143366630, 9989554915.
NT-328130

**WANTED**

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All

**CHANGE OF NAME**

★I, PATIL SAEE W/o. Patil Subhash, R/o. Flat No.206, Sree Nilayam Apartment, Behind Union Bank of India, Pothireddipally, Sangareddy Town & District, have state that in my Son's Passport my name is (as mother) mentioned as SAEE SUBHASH PATIL, but in my Aadhar Card and also in my Son's SSC Memo my name is recorded as PATIL SAEE. So I declare that both names are belongs to me one and the same person.
NT-328218

★I, PATIL SUBHASH S/o. Patil Sripati, R/o. H.No. Flat No.206, Sree Nilayam Apartment, Behind Union Bank of India, Pothireddipally, Sangareddy Town & District, have state that in my Son's Passport my name is mentioned as SUBHASH SHRIPATI PATIL, but in my Aadhar Card and also in my Son's SSC Memo my name is recorded as PATIL SUBHASH. So I declare that both names are belongs to me one and the same person.
NT-328219

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.